# సామెతలు

సేకరణ: శ్రీనివాసరావు అయినాపురపు.

ఈసారితో ఈ సామెతల శీర్షికను ఆపి, వచ్చే సంచిక నుండి వేరే శీర్షికను ప్రవేశపెడుతున్నాము. కొత్త శీర్షిక మీ ఆలోచనలకు పదును పెట్టేదిగా ఉంటుందని ఆశిస్తున్నాము. వివరములు వచ్చే సంచికలో. పాత సామెతలకు నేడు కొత్త సామెతలను కనిపెడుతున్నారు. ఉదాహరణకి ఇది చూడండి. 'పాముకి పాలు పోసి పెంచినా అది విషమే కక్కుతుంది' అనేది పాత సామెత. 'బిన్ లాడెన్‌కు, భస్మాసురునికి వరాలిస్తే అది మన కొంపమీదకే వస్తుంది' అనేది నేటి సామెత. సరే ఈ సారి సామెతలను గమనించండి.

అతి రహస్యము బట్టబయలు.
గోరంత దీపము కొండంత వెలుగు.
మేకవన్నె పులి.
నీరు పల్లమెరుగు - నిజము దేవుడెరుగు.
దాసుని తప్పులు దండముతో సరి.
కోతి పుండు బ్రహ్మరాక్షసి.
బ్రతికి ఉంటే బలుసాకు తినవచ్చు.
బూడిదలో పోసిన పన్నీరు.
పోరు నష్టము - పొందు లాభము.
చెరపకురా చెడేవు.
దూరపు కొండలు నునుపు.
చెప్పేవారికి వినేవారు లోకువ.
నిండు కుండ తొనకదు.
పానకంలో పుడక లాగ వచ్చుట.
భక్తిలేని పూజ పత్రికి చేటు.
నిండా మునిగిన వానికి చలి ఏమిటి?
గ్రుడ్డెద్దు చేలో పడ్డట్లు.
చదవేస్తే ఉన్నమతి పోయిందట.
పెదవి దాటితే పృధివి దాటుతుంది.

దిక్కులేనివారికి దేవుడే దిక్కు.
మొక్కై వంగనిది మ్రానై వంగునా?
చదివినవాడికన్నా చాకలే మేలు.
తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు.
ఇంటిలో ఈగల మోత బయట పల్లకీమోత.
చెప్పులోని రాయి లాగ - చెవిలో జోరీగ లాగ.
పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు.
శివుని ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదు.
దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వనట్లు.
తాతకు దగ్గులు నేర్పడం.
అబ్బలేని బిడ్డ - మబ్బులేని ఎండ.
నవ్వు నాలుగు విధాల చేటు.
రొట్టె విరిగి నేతిలో పడ్డట్లు.
ఎవరికి వారే యమున తీరే.
దిగిన వాడికే తెలుస్తుంది లోతు.
తనకు మాలిన ధర్మము మొదలు చెడ్డ బేరము.
నిప్పులేనిదే పొగరాదు.
కొరివితో తల గోక్కున్నట్లు.
గోరుచుట్టు పై రోకలి పోటు.